


శనివారం
7-12-2024
1 PM

www.siridaily.com
తెలుగు దినపత్రిక
# సిరి
...People Voice

https://epaper.siridaily.com email: siridailynews@gmail.com, facebook.com/siridailynews, x.com/siridailynews







# సభ్యసమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే వైఖరి

వెలమ సామాజిక వరాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చటపరమైన చర్య లు తీసుకోవాల ని వెల మ సంఘం నేత లు డిమాండ్ చేసు న్నారు. ఈ సందర్భంగా వారు సిరి న్యూస్ తో మాట్లా డుతూ గా షాద్ నగర్ ఎమ్మెల్యే పేరపలి శంకర్ వెలమ సామాజిక వరాన్ని అసభ్యపదజాలంతో దూషిసూ వెలమ కులసుల అంతు చూసామని బెదిరించడం శోచనీయ మ న్నారు. ఒక బాధ్యతాయుత మైన పదవి లో ఉండి ఈ విధంగా ప్రవర్తించడం ఎంతవర కు సమంజసమని ప్రశ్నించారు.

- వెలమ వర్గాన్ని దూషించడం సిగ్గుచేటు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘం నాయకులు








**సంగారెడ్డి, డిసెంబర్ 7(సిరి న్యూస్:** వెలను సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెలమ సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు సిరి న్యూస్‌తో మాట్లాడుతూ గా షాద్‌నగర్ ఎమ్మెల్యే పేర్లపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గాన్ని అసభ్యపదజాలంతో దూషిస్తూ వెలమ కులస్తుల అంతు చూస్తామని బెదిరించడం శోచనీయమన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఈ విధంగా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆయన వాడిన భాషవలన వెలమ సామాజిక వర్గానికి చెందిన అందరి మనోభావాలు దెబ్బతిన్నాయని, అతను అహంకార పూరితంగా ఒక సామాజిక వర్గాల్ని దూషించడం బెదిరింపులకు గురి చేయటం ఏమాత్రం ఉపేక్షించమని హెచ్చరించారు. తన వ్యాఖ్యలను భేషరతుగా వెనక్కి తీసుకొని వెలమ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోని పక్షంలో జిల్లాల వారీగా ధర్నాలు, నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం నాయకులు నరసింహారావు, నాగేశ్వర్ రావు, సుదర్శన్, సుబ్బారావు పాల్గొన్నారు.







## రేపు నిరసన కార్యక్రమం

వెలమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కు వ్యతిరేకంగా ఆదివారం నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు రంగారెడ్డి జిల్లా వెలమ అసోసి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునగాల రాఘవేంద ర్‌రావు తెలి పారు. ఉదయం హస్తినాపురం సెంట్రల్ సిగ్నల్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలోని ప్రతి వెలమ బంధువు కసితో ఈ కార్యక్రమంలో పాల్గొని మన ఐక్యతను చాటాలని కోరారు. ముందుగా అందరు బిఎన్ రెడ్డి నగర్ లో రెడ్డి గార్డెన్స్ దగ్గర కలుసుకుని అక్కడి నుండి ర్యాలిగా హస్తినాపురం సెంట్రల్ చౌరస్తాకు చేరుకొని ధర్నా చేపట్టాలని కోరారు.

